"అఫ్‌కోర్స్! కాని మీరు ఇంటర్వ్యూకు వచ్చినప్పుడు ఏ ప్రశ్న అడిగినా సమాధానం చెప్పాలనుకుంటాను."

సమాధానం చెప్పక తప్పేట్లు లేదని. చెప్పకపోతే ఉద్యోగం రాదని గ్రహించి "లారీ యాక్సిడెంట్‌లో...." అన్నాడు మెల్లగా.

జానకి జాలిగా చూసింది. యాక్సిడెంట్‌లో తన ఒకే ఒక్క పన్ను సగం విరిగినందుకే తనను పూర్తిగా పనికిరాని పనిముట్టుగా భావించి వెళ్ళిపోయిన రామారావు ఆ తర్వాత లారీ యాక్సిడెంట్‌లో ఒక కాలునే కోల్పోయినందుకు ఆశ్చర్యపోయింది. పెళ్ళి చూపులపేర యెందరో అమ్మాయిల్ని యింటర్వ్యూ చేసిన అతన్ని యిప్పుడిలా తానే యింటర్వ్యూ తీసుకునేట్లు చేసిన విధి వైపరీత్యానికి చలించిపోయింది.

"మీకు పెళ్ళయిందా?" అంది ఆసక్తిగా జానకి.

"లేదు. బ్రతుకే భారమైన నాకిక పెళ్ళి కావాలనే ఆశకూడాలేదు." అంటుంటే రామారావు పెదవులు కంపించాయి.

"చూశారా? అనవసరపు ఊహల్లోతేలక, వధువుల్ని వస్తువుల్లా లెక్కించక ఏ అమ్మాయినైనా మెచ్చి అప్పుడే మీరు పెళ్ళాడివుంటే యీ దురవస్థ కలుగకపోయేదేమో! అయినా అంతగా నిరుత్సాహపడకండి! మళ్ళీ మీకు మంచికాలం రావచ్చునేమో!"

సమాధానంగా నిరాశగా నిట్టూర్చాడు రామారావు. జానకి అతని పరిస్థితి గ్రహించి:

"మావారిప్పుడు ఊళ్ళోలేరు. రాగానే చెప్పి ఈ ఉద్యోగం మీకే వచ్చేట్లు చూస్తాను. అదొక్కటే మీకు ఈ అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంలో నేను చేయగలిగిన సాయం" అంది సానుభూతిగా.

ఆమాటతో, విధి వైపరీత్యానికి లోలోన కుమిలిపోతున్న రామారావు కన్నుల్లో అప్రయత్నంగా కృతజ్ఞతతో కూడిన ఆనంద బాష్పాలు నిలిచాయి.

---

ఎడమ కాలో, కుడికాలో గుర్తులేదు. (ఇది జరిగి అప్పుడే రెండు మూడు నెలల కాలం అయ్యుంటుంది) ఒక కాలి మడమ మడతపడిపోయింది— అరిపాదం పైకి, పై పాదం అడుగుకి కుంటుతూ భారంగా నడుస్తుండేది— అడుగు అడుగుకి విశ్రాంతి తీసుకున్నట్టు.

ఒకరోజు ఉదయాన మంచంమీద తను పడుకుని బద్ధకంగా, పడుతున్న వర్షాన్ని చూస్తుంటే, బయటినించి నడిచివచ్చి నిలబడ్డది. "ఎవరు? ఏం కావాలి" అని అడిగేసరికే భార్యతో ఆమె మాట్లాడుతూంది.




చిరిగిన చీర కర్రపుల్లలమీద ఆరేసినట్లుంది. బయటినుంచి లోపలికి ప్రసరించే వెలుగువల్ల ఆకృతి లీలగా అగుపిస్తోంది.

"పనిమనిషికావాలన్నారంటకదమ్మా."

సుందరి ఆ మనిషిని ఎగాదిగా చూసింది.

"మా ఇంట్లో పిల్లా జెల్లా ఎక్కువ. పనెక్కువ. నీళ్ళుతోడాలి, బట్టలుతకాలి."

ఆ మాటలంటూ ఆమె కాళ్ళకేసి చూసింది.

"చేస్తానమ్మా — ఎంతపనైనా చేయగల్ను.

రేపటి నుంచి వస్తా"నందా మనిషి పన్లోకి.

సుందరి, ఆ మనిషి వెళ్ళిపోయిన తర్వాత, తన దగ్గరి కొచ్చింది.

"విన్నారు కదా. కుంటిది, ఎంతవసరంలో వుందో, బండెడు చాకిరికైనా సిద్ధపడి వస్తోంది. నాకు జాలేసింది. చేసినంత వరకే చేస్తుందిలెమ్మనుకుని వప్పుకున్నా."

సుందరిది చాలా జాలిగుండె. ఏ చిన్న కష్టానికైనా కదిలిపోతుంది.

రెండో రోజునించి పన్లోకి వచ్చింది. తల్లో పూలు పెట్టుకుంది. చీర కూడా మార్చుకుంది. రెండు చేతులకి ఒక్కో ఎర్రగాజు వున్నది.

ఆరు గంటలకి మెళకువవచ్చి చూసేసరికి తనున్నగది ఊడుస్తోంది కుంటుతూ నడుస్తూ.

వరండాలో బండెడు అంట్లు మూలుగుతున్నాయి. బట్టలు మోపెడు. సెలవ రోజు అవడంవల్ల పిల్లలు డాబా ఎక్కి కాకిగోల చేస్తున్నారు. సుందరి కాఫీ, టిఫిను చేయడంలో మునిగి వుంది. మంచంమీద నించి లేచి మొహం కడుక్కుని, పడక కుర్చీలోకి చేరి పేపరు పట్టుకున్నాడు— కాఫీ టిఫిన్లకై ఎదురుచూస్తూ. భార్యకు,

మాలతీ చందూర్ రచనలు
వంటలు-పిండివంటలు (పూర్తి శాకాహారపు వంటలు మరియు కూల్‌డ్రింక్స్)......రూ.18-00
అందాలు-అలంకారాలు....రూ. 7-50
మహిళలకు మధుర జీవనం......రూ. 7-50
ఆలోచించు (నవల) - రూ. 8-00
మనసులోని మనసు (నవల) రూ.18-00
వంటలు-వార్పులు ఎం. జయలక్ష్మి (శాకాహార, మాంసాహార మరియు కూల్‌డ్రింక్స్)......రూ. 8-00
ఈ పై పుస్తకాలలో మీకు కావలసిన పుస్తకాల ధరకు ఒక రూపాయి తగ్గించి M.O. పంపండి. ఆ రూపాయికి V.P. పెట్టి పంపుతాము.
క్వాలిటీ పబ్లిషర్స్
రామమందిరం వీధి, విజయవాడ-2.

ఉచితము! ఉచితము!
తెల్లమచ్చలు
అన్ని రకాల చర్మంపు, ఎరుపు రంగుపు మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారార్థ విచిత్రము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు.
Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం
దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టుద్వారా వరిబీజం (బుడ్డ) ఇస్నోఫీలియా, ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ (గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
5/1 బ్రాడీపేట, గుంటూరు. A.P.

సత్తెమ్మకు సంభాషణ జరుగుతోంది.

సత్తెమ్మకు పిల్లలు నలుగురట. మొగుడికి పక్షవాతమట. పనేం చెయ్యలేడు- అందినపుడు పిల్లల్ని, భార్యని తన్నటం తప్పితే. ఇంతకుముందు అందంగా, బలంగా వుండేవాడట. కష్టపడి పనిచేసి సంపాదించేవాడట. మూడో పిల్లడు పుట్టే సరికి మాయదారి రోగం వచ్చింది. అన్ని బాధ్యతలు అప్పటినించి తనకే. ఈమధ్య ఈ ఊరు చేరారు.

టిఫిను, కాఫీ పట్టుకొచ్చింది సుందరి. "సత్తెమ్మా" అనిపిలిచి దానికి టిఫిను, కాఫీ యిచ్చింది.

తను విన్నదంతా మళ్ళీ చెబుతోంది. ముందు అంతా విన్నా మళ్ళీ విన్నాడు. భార్యది చాలా జాలిగుండె.

నడుం నొప్పికి మాత్రలు అయిపొయ్యాయంది సుందరి. సాయంత్రం తెస్తానన్నాడు.

రోజూ సత్తెమ్మ, భార్యకు తన గురించి తన కుటుంబం గురించి చెబుతుంది — మోపెడు గుడ్డలుతుకుతూనో, గిన్నెలు తోముతూనో. సుందరి ఓపికగా వింటుంది. మనస్సు కరుగుతూ వుంటుంది. సీతాపతికి ఆ విషయాలన్నీ చెప్పకపోతే వుండలేదు. సీతాపతి, హెచ్చరిస్తుంటాడు మరీ అంత జాలి గుండెతో బతకటం కష్టమని.

చేరిన పదో రోజు ఏడుస్తూ వచ్చింది సత్తెమ్మ. భర్తకు జ్వరమట. రాత్రంతా పలవరింతలు.

"అమ్మగారూ, మీ పనికనక లేకపోతే మేం ఆకలితో చచ్చిపోవాల్సిందే. కుంటిదానికి పనెక్కడ దొరుకుతుంది?"

ఇంటిముందున్న ఖాళీస్థలం బాగు చేస్తుంటే కూర్చుని చూస్తోంది సుందరి. మడతపడ్డపాదంతో కుంటుతూ నడుస్తోంది సత్తెమ్మ. ఒక అరగంటపాటు అట్లానే ఇబ్బందిపడుతూ తుడిచింది. సుందరి ముఖంలో జాలి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

"డ్రాయరు నీళ్ళలో వుంచా. పిండి ఆరేయ్" అన్నప్పుడు దిగులుగా లేచి బాత్రూం కెళ్ళింది. దండెంమీద డ్రాయరు ఆరేసి వచ్చి- "దాని అవస్థ చూస్తుంటే గుండె నీరవుతోందండి. భగవంతుడు దానికెన్ని కష్టాలు పెట్టేడో చూడండి."

"పనిమనిషి గురించి ఇక నాకే మీ చెప్పకు" బట్టలు తీసుకుంటూ విసుగ్గా అన్నాడు.

సరిగ్గా ఆ సాయంత్రం ఈ సంఘటన జరిగింది. బావినించి నీళ్ళు తోడుతోంది సత్తెమ్మ. సుందరికాళ్ళు కడుక్కోడానికి వచ్చింది. తోడిన బక్కెట్టు పక్కనపెట్టి తప్పుకుంటోంది. మడతపడిన పాదం సరైన పట్టు యివ్వలేదు. నేల అసలే జారుడుగా వుంది. జారి దభీమని సత్తెమ్మ పడిపోయింది.



నవులూరి వెంకటేశ్వరరావు

మడమలోతుగా గాయం- రక్తం శరీరంలో వుండదు అనిపించేది. రెండు చంకల్లోకి చేతులు జొనిపి సత్తెమ్మని లేవనెత్తింది. ఇంట్లోకి నడిపించుకు వెళ్ళి, టింక్చరు దూదితో యిచ్చింది. ఆ రోజుకి పని చెయ్యక్కరలేదు యింటి కెళ్ళిపొమ్మంది.

రెండవరోజు పొద్దునే పన్లోకి వచ్చింది. నిన్న బాగా లోతుగా గాయమయినట్లుంది. వాపుగా వుంది కాలు. కష్టంగా అడుగులేస్తూ పనులు చేస్తోంది. ఆఖరివాడికి ఒంట్లో బాగాలేదట. నాల్రోజులనాడు కాల్లో మేకు గుచ్చుకుని. మేకు గుచ్చుకున్నచోట చుట్టూ నల్లగా మాడి నడిమంచంలో కూర్చుని వున్నాడట. ఏడుస్తూ ఏడుస్తూ చెబుతోంది. సీతాపతి పది గంటలకు ఆఫీసు కెళ్ళిపోయాడు.

మరునటిరోజు సీతాపతి నిద్ర లేచేసరికి అంట్లన్నీ ముందేసుకుని బావిదగ్గర తోముతోంది సుందరి.

"ఏవిటి కథ?"

"నేనే మానేయమన్నా. కుంటుతూ, భారంగా అది చెయ్యలేక పనులు చేస్తుంటే చూసి భరించడం కష్టంగా వుంది, అందుకే మానేయమన్నా."

సుందరిది జాలి గుండె.